# 13

# అబద్ధ బోధకులను గూర్చి జాగ్రత్తగా ఉండుడి (2 పేతురు 2:1-22)

మంచి కృపతో మనలో అనేకులు భరించే వాటిలో కష్టమైన ఒక సంఘటన ఏమనగా మోసగింపబడుట.

ప్రభు సంఘముల మధ్య విరోధము వ్యాపింపజేస్తున్న అబద్ధ బోధకులను గూర్చి పేతురు వర్ణించినప్పుడు, "మీరు పట్టుకొని పోబడు ప్రమాదములో ఉన్నారని" ఆయన క్రైస్తవులకు చెప్పెను. మోసపుచ్చునటువంటి బోధలు తరము నుండి తరమునకు మార్పు చెందుతుండవచ్చు. మోసము మారనిది. బోధకుల ఫలములు మరియు జీవిత విధానము విషయానికి ఎక్కువైనవి. పేతురు వారి బోధను వర్ణించినట్టయితే మరీ ఆసక్తికరముగా ఉండేది. అయితే మతబేధములను ఎదుర్కొనుటకు మనము పడియుండునట్టు మనము ఉపదేశమును కలిగియుండుట మరీ ప్రయోజనకరము.

### అబద్ధ బోధకులు సత్యమార్గమును దూషింతురు (2:1-9)

సంఘర్షణలు అసంతోషకరమైనవి. సాధ్యమైనప్పుడల్లా మనలో అనేకులు వాటి నుండి తప్పించుకోవటానికి ప్రయత్నిస్తాం, కానీ సంఘర్షణను తప్పించుకోవటము కొన్నిసార్లు పిరికితనముతో సమానము. మంచిది తెలిసిన మంచి పురుషులు మరియు స్త్రీలు ఊరకయే కూర్చొని, స్వార్థ ఆలోచనలు, స్వప్రయోజనాల కొరకు పని చేసే వారి అధికారంలో ఉంచుటవలన కొన్నిసార్లు పరిస్థితులు భయంకరముగా మారును. "కలకలు చేయబడిన ఊటయు చెడిపోయిన బుగ్గయు నీతిమంతుడు దుష్టునికి లోబడుటయు సమానములు" (సామెతలు 25:26) అని చదువుతాము. సంఘము దేవుని మహిమపరచవలసినదైతే, మరియు దాని బోధయు పవిత్రముగా యుండవలసినదైతే, మంచివారును మరియు జ్ఞానము సామర్థ్యముగల ప్రజలు మాట్లాడుటకు ధైర్యము కలిగియుండవలెను. పేతురు సూచించిన వారిలో కొంతమందిని అబద్ధ బోధకులు తీసుకొనియున్నారు, కానీ మిగిలిన వారు క్రియారహితముగాయున్నారు. పేతురు సత్యము కొరకు నిలుచుటకై విశ్వాసులను నమోదు చేయకోరుకొనెను.

#### వారు ఆశించవలసినవారైయున్నారు

క్రొత్త మరియు పాత నిబంధనల యొక్క హెచ్చరికలు ఉన్నప్పటికి, ప్రజలు తరచూ సంఘము యుద్ధభూమి కంటే పూలపాన్పుగా ఉండుననుకొనిరి. పాత నిబంధన గ్రంథములో అనేక మంది అబద్ధ ప్రవక్తలుండిరి (2:1). సమస్తము సరియగును, దేవుడు ఎప్పటికి తన దేవాలయాన్ని పడనివ్వడు, మరియు దావీదు కుమారుడు ఎల్లప్పుడు తన ప్రజలను పరిపాలించును అని యెరుషలేమునకు వాగ్దానమిచ్చిన అబద్ధ ప్రవక్తలకు వ్యతిరేకముగా

యిర్మీయా జనసమ్మతము కానీ సందేశమును చెప్పు భారమును కలిగియుండటమే కాకుండా, మేము కూడ దేవుని యొద్ద నుండి సందేశమును కలిగియున్నాము అని ప్రకటించుకొనే వారి యొక్క స్థిరమైన వెక్కిరింతలను కూడ ఎదుర్కొన్నాడు.

ఏ విధముగానైతే అక్కడ అబద్ధ ప్రవక్తలుండిరో, అట్లే సంఘములో నుండి అబద్ధ బోధకులు లేచెదరు అని పేతురు ఆయన పత్రిక చదువు వారికి హామి యిచ్చెను (2:1). అదే విధమైన హెచ్చరికను పౌలు ఎఫెస్సులో ఉన్న సంఘపెద్దలకు చేసెను: "నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" అని (అపొస్తలుల కార్యములు 20:29, 30). హెచ్చరించినప్పటికి, అబద్ధ బోధకులు సంఘము యొక్క సమాధానమునకు ఆట ంకము కలిగించినప్పుడు క్రైస్తవులు తరచూ బొత్తిగా ఆశ్చర్యపడుచుండేవారు. ఈ వివాదపు సందర్భములో, కొందరు క్రైస్తవులు నిరుత్సాహపడిరి మరియు కృప నుండి తొలగిపోయిరి (2:2).

మనము పేతురు మాటలను వినినవారమైతే, మతపరమైన తప్పులను ఎదురించుటకు క్రీస్తు బోధను గూర్చి, తగిన జ్ఞానమును క్రైస్తవులు కలగియుండాలనే ముగింపునకు మనము రావాలి. అబద్ధ బోధకులు నాశనకరమైన మతబేధములను మూర్ఖంగా తెచ్చారు. వారు మరియు వారిచే మోసగింపబడినవారు సత్యమార్గమును దూషింపచేతురు.

### దేవుడు వారి న్యాయాధిపతి

క్రైస్తవులు అబద్ధ బోధకులను ఎదిరించి వారి తప్పులను బహిరంగం చేయుదురో లేక వారి వెంబడింతురో, కాని చివరికి దేవుడే వారి న్యాయాధిపతి. దేవుడు తనపై తిరుగుబాటు చేసిన వారికి తీర్పుతీర్చెను. తిరుగుబాటులో ఉన్న వారి పట్ల కూడ అదే చేయును. అపొస్తలుడు, ఖండించుటకు కష్టమైన "అయినట్లైతే" (ఇఫ్‌దెన్) అను హేతువును ఉపయోగించెను. అతడు ఎంచుకొనిన దృష్టాంతము ప్రత్యేకముగా ఆసక్తికరమైనది.

దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను అని పేతురు చెప్పెను (2:4). సాతాను దేవునిపై తిరుగుబాటు చేసిన ఒక దేవదూత అని దేవుని సమక్ష నుండి పంపివేయబడి భూమిపై మానవుజాతి శోధకుడుగా, అపవాదిగా తిరుగుటకు భూమిపైకి వచ్చెనని, క్రైస్తవులనబడినవారి మధ్య ఒక తిరుగులేని పురాణం ఉన్నది. 2:4 వచనమందు సాతాను గమనించతగ్గ భావనను పొందుచున్నది. యిక్కడ జ్ఞాపకం చేయబడిన దానికంటే మరి ఎక్కువగా దూతలను గూర్చి ఎరిగినవారము కాము. సాతాను యొక్క పుట్టుక గూర్చికానీ దాని కొద్ది చరిత్ర గురించి కానీ మనకు ఎక్కువగా తెలియదు. ఎక్కువగా తెలుసుకోవాలనుకోవటం మనకు సహజం, కానీ దేవుడు బయలుపరచాలని ఎన్నుకొన్న దానితో మనము సంతృప్తిపడవలెను.

సాతాను అంశముగా ఉన్నప్పుడు బైబిల్‌లోని వాక్యభాగాలు తరచూ చర్చించబడతాయి. దానిలో ఒకటి యెషయా 14:12, KJV తర్జుమా "వేకువచుక్కా" అను హీబ్రు పదానికి "లూసీఫిర్" అనే లాటిన్ పదముతో తర్జుమా చేసింది. దీని యొక్క అర్థం కూడ అదే విధంగా

ఉంది. ఈ వాక్యభాగములో ప్రవక్త బబులోను రాజు యొక్క హెచ్చించబడిన మహిమకు గుర్తుగా మాట్లాడుచూ “వేకువచుక్కా” అని అనెను, మరియు అతడు పొందబోవుచున్న భయంకరమైన పతనమును గూర్చి చెప్పెను. ఈ వాక్యభాగములో సాతానును గూర్చిన ప్రస్తావన లేదు.

లూకా 10:18 యేసు తాను సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితిని అని చెప్పెను. ఈ వాక్యములో సాతాను జ్ఞాపకం చేయబడింది. కానీ వాక్యభాగాన్ని పరీక్షించనట్లయితే డెబ్బది మంది (లేదా డెబ్బది రెండు మంది) పనికై పంపబడిన శిష్యులు యేసు యొక్క అద్భుత శక్తి వలన దయ్యములను క్రిందికి తీసుకురావటానికి చిహ్నముగా చెప్పబడినది అని రుజువు చేయబడును. సాతాను పరలోకము నుండి పడద్రోయబడిన దూతగా ఈ వాక్యభాగములో ఏమియూ చెప్పలేదు.

ప్రకటన గ్రంథము 12వ అధ్యాయము తరచూ సాతాను యొక్క పుట్టుకను గూర్చి జ్ఞాపకం చేయబడే మరో లేఖన భాగము. అత్యంత అలంకారప్రాయంగా పుస్తకములోని అత్యంత అలంకార రూపమైన భాగము. సాతాను దేవునితో యుద్ధముచేసి ఓడిపోయి భూమిపైకి త్రోసివేయబడెను అని చెప్పబడింది. అదే వాక్యభాగములో సూర్యుని ధరించుకొనిన ఒక స్త్రీ మగ శిశువుకు జన్మనిచ్చుట చూచితిమి, ఆ శిశువు క్రీస్తని స్పష్టంగా చూడగలము. ఎవరైతే ఈ వాక్యభాగాన్ని అక్షరార్థంగా స్వీకరించడానికి పట్టువిడవరో వారు ఏ సందేహము లేకుండా ఎలా ఒక స్త్రీ సూర్యుని ధరించుకొనగలదని తెలుసుకొనుటకు ఆసక్తి చూపెదరు. మరల చెప్పాలంటే, బైబిల్ సాతాను పుట్టుకను గూర్చి ఏమియు చెప్పుటలేదు. 2:4లో చెప్పినదే చాలా తక్కువ.

దేవదూతలు తప్పుచేసినప్పుడు పాతాళములోనికి పడద్రోయబడెను అని పేతురు చెప్పినప్పుడు, బైబిల్‌లో యిక్కడ మాత్రమే ఈ మాటను పేతురు ఉపయోగించాడు. యిది ‘‘టార్టటరస్’’ (Tartarus) యొక్క క్రియాపదము. గ్రీకు పురాణాలలో ఈ పదము పాతాళలోకము క్రిందట ఒక దేశాన్ని లేదా ప్రాంతాన్ని సూచిస్తుంది. కొంతమంది విద్యార్థులు పేతురు “టార్టటరస్” అనే పదము ఉపయోగించుట ద్వారా పాతాళలోకములోని ఒక ప్రత్యేక ప్రదేశాన్ని పిలుచుచున్నాడని సూచించుటకు సాహసము చేసిరి అది కొట్టివేయబడనేరదు, సంభవించిన మాటను తీసుకొని దాని నుండి పాతాళము యొక్క బ్లూప్రింట్‌ను గీయటం ఊహాజనితము. ఊహలు అనునవి క్రైస్తవ బోధకు ఆధారముగా దానిపై ఆధారపడి చేయగలిగితే తప్ప అవి హానికరమైనవి కావు లేదా మనము ఊహిస్తున్నప్పుడు బైబిల్ ఏమి బోధించుచున్నదో అన్న దృష్టిని కోల్పోకుండా ఉంటే తప్ప ఊహలు హానికరముకానివి. దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టలేదని పేతురు చెప్పెను. మనము ఉపేక్షించకుండా ఉండవలసిన సంగతి ఏమిటంటే: దేవుడు అబద్ధ బోధకులను కూడ విడిచిపెట్టడు.

దేవుడు దేవదూతలను తీర్పుకు అప్పగించును అనే పేతురు ఉదాహరణ మనకు తెలియకుండినప్పటికి పేతురు పత్రిక యొక్క మొదటి పాఠకులకు బాగా తెలిసియుండవచ్చు. అతని తరువాత ఉదాహరణ ఆయన పాఠకులకు వలె మనకును సుపరిచితమే. దేవుడు నోవాహు కాలమునాటి అవిధేయ లోకమును కూడ విడిచిపెట్టలేదని అపొస్తలులు గుర్తించిరి (2:5). ఇక్కడ KJV కొంత వివరణ కోరుకొంటుంది. దేవుడు “ఎనిమిదవ వ్యక్తియైన నోవాహును రక్షించెను” అని KJV అంటుంది. ఏ దృష్టిలో నోవాహు ఎనిమిదవ వ్యక్తి?

ఎనిమిదవ తరము అని దీని ఉద్దేశము కాదు, ఎందుకంటే ఆదాము నుండి నోవాహు పదవతరమువాడు. 1 పేతురు 3:20 మనకు కొంత ఆచూకిని తెలుపుచున్నది. జలప్రవాహము వచ్చినప్పుడు ఎనిమిది మంది రక్షించబడిరి అని నమోదు చేసింది. 2:5 యొక్క అర్థము నోవాహు మరియు యితరులు ఏడుగురు, మొత్తం ఎనిమిది మంది రక్షించబడిరి.

పేతురు యొక్క మూడవ ఉదాహరణ అబ్రహాము కాలము నుండి తీసుకొనబడింది. దేవుడు ప్రాచీన పట్టణాలైన సొదొమ గొమొఱ్ఱా పట్టణములపై తన తీర్పును పంపెను, దేవదూతలు మరియు భక్తిహీన లోకముపై చేసినట్టే చేసెను (2:6–8). నోవాహును విడుదల చేసినట్టే దేవుడు లోతును రక్షించెను. నీతిమంతులను ఎలా రక్షించాలో, దుర్నీతిపరులను ఎలా తీర్పుకు కావలిలో ఉంచవలెనో దేవునికి తెలియును (2:9). ఆయన ఎల్లప్పుడు ఆ విధముగా చేసియున్నాడు మరియు చిన్న ఆసియాలోని సంఘమును ఆటంకపరుచుచున్న అబద్ధ బోధకులకు అట్లే చేయును.

### అబద్ధ బోధకులు ధిక్కరించువారు మరియు మొండివారు (2:10–16)

కొంతమంది నిజాయితీగల క్రైస్తవులు బైబిల్ మరియు దాని బోధను గూర్చి కొన్ని ప్రశ్నలు కలిగియుంటారు. ఆ ప్రశ్నించు తరుణములో కొన్నిసార్లు వారు బైబిల్‌కు వ్యతిరేకమైన అభిప్రాయాలను కూడ వ్యక్తపరుస్తారు. అటువంటి సందర్భములో ఎదిగిన క్రైస్తవుడు జ్ఞానమునకు మూలమైన బైబిలును ఉపయోగిస్తూ అతనితో సాధువుగాను, గట్టిగాను తర్కించాలి. వారితో అంతిమ వరకు వ్యవహరించాలి. పేతురుకు పరిచయమున్న సంఘాల మధ్య నాశనకరమైన దురాచారములను వ్యాప్తిచేస్తున్నది, అనుభవములేని వారును, చిన్నవారును, సత్యమును మనఃపూర్వకముగా అన్వేశించనివారు కారు.

#### వారు దురహంకారులు

చాలామంది ప్రజలు వృద్ధిచెందటానికి కావలసిన మార్గము కొరకై నిజాయితీగా ఆలోచింపదగిన ప్రశ్నలను అడుగుచున్నారు. మన ఆలోచనల ప్రకారము వేసిన ప్రశ్నల వలన సమస్యలు ఏర్పడతాయి లేక మన దృష్టిలోని ఉద్దేశాల పక్షమున వాదించుటలో ఆసక్తిపరులై జాగ్రత్తగా వివేచించుట మరియు బలమైన రుజువులను నిర్లక్ష్యం చేయుటవలన సమస్యలు పెరుగుతాయి లేదా హేతువుతోను ఈ రకమైన మనస్తత్వములోనికి జారుట చాలా సులభము. నా డెస్క్ పైన నవ్వించేటటు వంటి చిహ్నము కలదు. అది ఈ విధంగా చదువబడుతుంది, "సమస్తము తెలుసు అని అనుకొనువారు పనులు చేసెడి వారికి చిరాకు పుట్టించెడివారు." సాహసము కలవారు మరియు మొండిగా ఆలోచన చేసెడివారు, వారినివారు గుర్తించుకొనుట తరచూ కష్టమైనది.

అబద్ధ బోధకుల యొక్క గుర్తు వారి యొక్క గర్వము మరియు గౌరవము లోపించియుండుట అని పేతురు చెప్పెను: "… మహాత్ములను దూషింప వెరువకయున్నారు" (2:10). NIV తర్జుమా, "వారు దేవదూతలను దూషింప వెరవకయున్నారు" అని చెప్పగా, KJV "వారు మహాత్ములను గూర్చి చెడుగా మాట్లాడుటకు వెరవకయున్నారు" అని చదువుతుంది. వాక్యము దేవదూతలను సూచించిన లేదా మహాత్ములను సూచించినా, అబద్ధ బోధకులు వారికంటే అధికారము, బలము, జ్ఞానములో గొప్పవారిని కూడ గౌరవించలేదు (2:11).

యిది యింకా కొంచెము ఆశ్చర్యము ఏమిటంటే, వారికి అర్థం కాని విషయాలలో వారి దూషింతురు లేదా నిందించుదురు (2:12). ఫలితంగా, వారికి బోధించువారి అనుభవము, నేర్పు, లేదా కనికరమును వారు తిరస్కరింతురు. దేవదూతలు ఊరకుండునట్టుగా వారు తమ అభిప్రాయాలను ఝళిపించుచూ, నిందలు విసురుచూ, అబద్ధ బోధకులు సంఘములోనికి ప్రవేశించుదురు.

**స్వయంగా మార్గము తప్పిపోవుటకు వారప్పగించుకొనిరి**

వారికి బోధించుచున్న వారి యొక్క వ్యక్తిగత జీవితమును చూడమని పేతురు తన పత్రిక చదువువారికి తెలియజేసెను. ఆయన వివరించిన బోధకులు వెర్రివేషాలువేసే సిగ్గులేని మనుష్యులు, పగటి కాంతిలో విర్రవీగుచున్న ప్రవర్తన కలవారై, రాత్రి ముసుగు కొరకు వారి లోకసంబంధమైన మనస్సు భద్రము చేయబడియున్నది. వారు కళంకములను నిందాస్పదములునై పరిశుద్ధుల సభలో ఉందురు (2:12-14).

పేతురు యొక్క ప్రకటన ఏమనగా అబద్ధ బోధకులు వారి "తిన్నని మార్గమును విడచుచున్నారని" అనునది వారు ఒకప్పుడు విశ్వాసులైయున్నారని సూచించదు (2:15). వారి జీవితములు తిన్నని మార్గమును విడుచుటలో స్థిరమైన మాదిరిలు. అబద్ధ బోధకులు సాధారణంగా అస్థిరులైన వారి యొక్క సహవాసమును కనుగొందురు. ఎవరినైతే తమ స్వలాభము కొరకు ఘనపరచుదురో వారి సహవాసము కోరుదురు. ఈ క్రమంలో వారు తమ ఆత్మీయ పూర్వికుడైన, బిలాము, ఎవరైతే తన దైవభక్తిని అమ్ముకోవాలని చూచాడో, ఆ ప్రవక్తను అనుసరించుదురు (2:15, 16).

**అబద్ధ బోధకులు అవినీతికి బానిసలు (2:17-22)**

2వ అధ్యాయములోని అబద్ధ బోధకుల వర్ణన యూదా పత్రికలోని వర్ణనతో సమాంతరమైనది. ఉదాహరణకు, యూదా యొక్క నిర్జల మేఘములకు మరియు పేతురు యొక్క నీళ్ళు లేని బావులకు మధ్య కొద్ది వ్యత్యాసము కలదు. తూర్పు సమీప ప్రాంతాలలో వాతావరణము ఎల్లప్పుడు పొడిగా మరియు వేడిగా ఉంటుంది. మధ్యధరా ప్రాంతము లేదా ఎడారిలో నీరు గల ప్రదేశము "ఒయాసిస్" మీదుగా లేచిన మేఘము అలసట తీర్చుటకు వాగ్దానము చేయును. ఈ మనుష్యుల యొక్క బోధ ఆత్మలకు ఎటువంటి అలసటను తీర్చదు (2:17). ఈ వర్ణనను ప్రకటన గ్రంథము యొక్క ముగింపు మాటలతో పోల్చుటము ఆసక్తికరమైన విషయం: "దప్పి గొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము" (ప్రకటన 22:17).

స్పష్టంగా, పేతురు ఎదిరించిన అబద్ధ బోధకులలో కొంత మంది ప్రసిద్ధిచెందినవారు కలరు (2:18) మరియు ఆయన పాఠకులలో అపరిపక్వత చెందిన వారు మరియు తక్కువగా బోధించబడినవారు, లోకము యొక్క అవినీతి నుండి చాలా కొద్ది కాలము క్రితమే తప్పించుకొనిన వారు చేర్చబడిరి. శరీర సంబంధమైన దురాశలలో మరియు స్వాతంత్ర్యము, స్వేచ్ఛల వాగ్దానాలతో అబద్ధ బోధకులు గమనించదగినంతగా అనుచరులను ఆకర్షించిరి (2:19). క్రైస్తవులు వారి ఆత్మలకొరకు, బోధించబడిన వాటి యొక్క మరియు కుయుక్తుల సారాంశము మరియు వారిని ఉసిగొల్పు మరియు వినోదపరచుటకు ఉపయోగించు

మడతలను, చుట్లను వాటిని జాగ్రత్తగా ప్రత్యేకపరచగలగాలి.

పేతురు పత్రిక చదివేవారిని క్రీస్తు నుండి దూరము చేయుటకు అబద్ధ బోధకులకు అత్యంత ప్రీతికరమైన మాట "స్వాతంత్ర్యము" అనునది. స్వాతంత్ర్యము పేరట ప్రజలు తమ మీదకు తెచ్చుకొనే బానిసత్వము, దురవస్థ అనునవి జీవితములో గొప్ప వైరుధ్యముతో కూడినవి. అందరికంటే ఎక్కువగా ప్రభువుచే ప్రకటించబడిన సత్యము ఏదనగా: ఒక వ్యక్తి తన జీవితము యిచ్చివేయుట వలననే దాని పొందగలడు. "గోధుమ గింజ" భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానేయుండును; అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును (యోహాను 12:24). పదాలు కొన్ని చిన్న వ్యత్యాసాలతో కనిపిస్తాయి, కానీ ఈ ఆలోచన యొక్క సారాంశము మత్తయి 10:39; 16:25; మార్కు 8:35; లూకా 9:24; 14:26; 17:33; మరియు యోహాను 12:25లలో ఉన్నది.

కొందరి స్వాతంత్ర్యము వాటి స్వభావాన్ని బట్టి యితర స్వాతంత్ర్యములను త్రోసివేయును. సంతోషకరమైన కుటుంబాన్ని కలిగియుండుటకు వివాహేతర వ్యవహారం కలిగి ఉండుటకు స్వాతంత్ర్యము యివ్వదు. స్పష్టమైన తలను మరియు మంచి ఆరోగ్యమును కలిగియుండుటకై యుండే స్వాతంత్ర్యము, ఆల్కాహాల్‌ను స్వీకరించే స్వాతంత్ర్యాన్ని విసర్జిస్తుంది. ఒక నిజాయితీ గల స్త్రీ లేదా పురుషుడు ఆత్మ గౌరవము కొరకు కలిగియుండే స్వాతంత్ర్యము, అబద్ధమాడుటకు, దొంగిలించుటకు, మరియు మోసగించుటకు కలిగియుండే స్వాతంత్ర్యాన్ని విసర్జిస్తుంది. ప్రతి ఒక్కరు ఏ స్వాతంత్ర్యము అతనికి ముఖ్యమైనదో ఎంచుకొనవలెను. చిన్న ఆసియా సంఘాలలోని స్వాతంత్రాన్ని వాగ్దానము చేసిన అబద్ధ బోధకులు వారి మట్టుకు వారే బానిసలు అని పేతురు చెప్పెను. తరువాత అతను ఒక ఘాటైన ప్రకటనను జతపరిచెను, "తామే భ్రష్టత్వమునకు దాసులైయుండియు, అట్టివారికి స్వాతంత్ర్యము యిత్తుమని చెప్పుదురు" (2:19). క్రొత్త నిబంధనను వ్రాసిన ప్రేరేపింపబడిన వ్యక్తులు క్రైస్తవ స్వాతంత్రాన్ని ఎప్పుడూ మనస్సుకు నచ్చినట్టు పోవుటకు అనుమతిగా చూడలేదు. యాకోబు సువార్తను గూర్చి మాట్లాడుతూ, "సంపూర్ణ నియమము, స్వాతంత్ర్యము యిచ్చు నియమము" అని చెప్పెను (యాకోబు 1:25; 2:12). "క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాప మరణముల నియమము నుండి నన్ను నడిపించెను" (రోమీయులకు 8:2).

అబద్ధ బోధకులు కలిగించే విషాదం ఏమిటంటే, క్రొత్తగా మార్పుచెందిన వారిని తమను వెంబడించులాగున మరులుకొల్పినప్పుడు, వారిని దేవుని రాజ్యమునకు వెలుపల నిరంతరం ఉండునట్టుగా కట్టుదిట్టంగా ముద్రించారు. "వారు నీతి మార్గమును అనుభవపూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞ నుండి తొలగిపోవుట కంటే ఆ మార్గము అనుభవపూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు" అని పేతురు చెప్పెను (2:21). కొత్తగా మారుమనస్సు పొందిన వారిని ప్రభువు నామమును చెప్పుకొనువారి మధ్యలోనికి జగడమాడుటకు ఈడ్చుట బహుశ అది అతని జరుగబోవు విధ్వంసకరమైన విషయం. క్రొత్తగా మారుమనస్సు పొందిన వారు విసుగుతో లోకం తట్టు తిరుగు స్థితిని ఉదహరించడానికి పేతురు సొలొమోను సామెతలనుండి ఒక సామెతను మరియు తానున్న సమకాలిక ప్రపంచమునుండి ఒక ఉదాహరణను తీసుకొనెను (సామెతలు 26:11). క్రీస్తును ఎరిగిన తరువాత ప్రపంచము తట్టు తిరుగువాడిని గూర్చి ఆయన, కుక్క తన వాంతికి తిరిగినట్టు (2:22) అని చెప్పెను.

## ముగింపు

బయట నుండి వచ్చిన శ్రమలను ఎదుర్కొంటున్న క్రైస్తవులను బలపరచుటకు మరియు కట్టుటకు పేతురు వ్రాసిన మొదటి పత్రిక యొక్క ఉద్దేశమైయుంది. 2వ పేతురులో ఎదుర్కొన్న సమస్యలతో పోల్చితే, అవి ఒక ఆనందభరితమైన పని అయి ఉన్నది. సంఘము ఎల్లప్పుడూ బయటనుండి వస్తున్న శ్రమలను బాగానే భరించింది, కానీ సంఘములో నుండి వచ్చిన నాశనకరమైన దుష్టశక్తులను నిరోధించలేకపోయింది. సంఘము ప్రభువు కొరకు ప్రపంచమును ప్రభావితం చేయవలెనంటే, లోనుండి వచ్చు శ్రమలను ఎదుర్కొనే సామర్థ్యము క్రైస్తవులకు ఖచ్చితంగా ఉండవలెను.